చిన్నకథ

విపర్యయం ★

రచన

శ్రీ మద్దిర భానుమూర్తి

"చూడండి బాబుగారూ! మీరు కాస్త దయ తలంచాలి!..." అన్నాడు. యాజులు.

"అబా! ఎంత మాటన్నారు!... ఇంకా దయుం. అంతటితో వదిలారు...అయినా, ఇందులో దయ తలంచటం, దయ తలంచక పోవటం ఏమున్నాయి కనుక్కుంది?...మీరు కూడా మరొక్కమాటు ఆలోచిస్తే నేను చెప్పినది కూడా సబబుగానే కనిపిస్తుంది. ..." అన్నాడు రాఘవరావు.

"మీరు చెప్పినది సబబుగా లేదని కాదు నేను అన్నది...కాస్త నా పరిస్థితి గమనించమన్నాను. అంతే!..." అన్నాడు యాజులు.

"అ!...అలాగ అంటారుగాని, తలచుకుంటే మీకు కిదెంత పని. దీనానికి?..."

"అవునను కోండి!...అది ప్రత్యర్థిత్వం. నా చేతులతో అమ్మటం నా కంత ఇష్టంలేదు. చెప్పాడ్డా!...ఏదో మన రక్త సంబంధం ఉన్నంత కరకూ నలుగురూ అనుభవించాలి గాని, అమ్మి పొమ్ము తెయ్యకూడదని నా మతం!...బాబగారూ! తడుతుంది మీరు ఈ ఒక్క విషయం..." అంటూ యాజులు ప్రాధేయపూర్వకంగా అన్నాడు.

"నా పుట్టుక నా కలుంటే ఏది ఎలాగున్నా బాధ లేదనుకోండి...కాని ఇది నా ఒక్కడితోటే ఆలోచించి పని కాదుగా?... అందుకని..." అంటూ కసిగాడు రాఘవరావు.

"అయితే అబ్బాయికి నచ్చచెప్పే పూచీ నాది!" అంటూ తుందుకు వచ్చాడు యాజులు తాలూకు మధ్యవర్తి అవధాని.

"అబ్బెబ్బే!... వాడికి గొడవేమీ అక్కర్లేదండీ!" అన్నాడు రాఘవరావు.

"అయితే మా అక్కగారు అభ్యంతర పెట్టాక్కన్న మాట—అలాగయితే—"అని ఇంకా యాజులు అనబోతుండగానే రాఘవరావు అందుకుని:

"అబా! దానికి ఇలాంటి పట్టింపులేమీ లేవు కొండి!..." అన్నాడు.

"మరింకెవరూ?..." అంటూ అవధాని ఆలోచిస్తున్నట్టు శూన్యంలోకి చూడటం మొదలుపెట్టాడు రాఘవరావునుండి జవాబు కోసం ఎదురుచూస్తూ.

ఈ సారి రాఘవరావుకు బదులుగా రాఘవరావు తరపు మధ్యవర్తి శాస్త్రి అందుకున్నాడు. "చూడండి! పెళ్లి అయిందీ అనటంతోటే, నలుగురూ ఏ మడుగుతారు? 'కట్నం ఏ మిచ్చారు?—అంటారా?... రెండెకరాలు కట్నం పుచ్చుకున్నారనడంతోటే, అయితే మగ పెండ్లివారు పిల్లకి నగలు ఏం పెట్టారన్న ప్రశ్న వస్తుందంటారా? అదంటారా? మీరేమో సాంఘికస్థాయో!...మరి వారు నగలు చేయించేందు కెలాగ అవుతుంది?... అయితే అది ఎవరి క్కావాలి?... నలుగురు చటుక్కున ఏమంటారు?...అయినారెండెకరాలూకట్నం పుచ్చుకొని పిల్లకి ఏమీ పెట్టారు కాదనరూ?... అవన్నీ ఎందుకని వారు లెక్కచేయ ఇష్టపడ్డారు. అంతకంటె ఏమీలేదు" అని రాఘవరావు అభిప్రాయాన్ని విశదీకరించాడు.

"నారి అభిప్రాయం బాగానే ఉందనుకోండి! కాని మేం ఆ మాట అనప్పుడు అంత ఇబ్బంది పడేవారు కాదు. అందుకని మీరు నామాట కాదనక బట్టి రావు

యాజులు తాలూకు మధ్యవర్తి అవధాని రాఘవరావుతోటికి అడ్డువచ్చాడు. "చూడండి—రాఘవరావుగారూ! ఇప్పుడు ఆయన లెక్కించ ఇష్టపడటం లేదన్నమాట గాని, ఆ పాలం ఉంటే—అది సుక్షేత్రం అనుకోండి. తరవాత తరవాత మీకే తెలుస్తుందిగా! ఏకేటా దానిమీద వచ్చే పలసాయం అనుభవించేటప్పుడు చూస్తారుగా!... లెక్కారూపంలో ఇచ్చే దానికంటే పాలం విలువే ఎక్కువ సుమండీ!...లేదంటే ఎకరం ఒక్కంటికి మూడు, నాలుగు వేలదాకాఉంటుంది" అన్నాడు.

రాఘవరావు తరపున మధ్యవర్తి శాస్త్రి ఇది విన్నాక జవాబు చెప్పి తీరాలనుకున్నాడు. "ఆ మాటికి వస్తే రాఘవరావుగారు కూడా కట్నాల విషయంలో అంత పట్టించుకునే మనిషికాదు. అంతెందుకు?—పదిమేలు, పది హేనువేలా ఇస్తామంటూ ఎందరొచ్చారని?—ఆయన వాటిల్లో ఏ ఒక్కటీనా బద్దుకుంటేనా?...పిల్ల ప్రధానం గాని, డబ్బు ప్రధానం కాదని, బచ్చితనంగా చెప్పేశారు....అంతచేత మీ రెండెయిచ్చిన లెక్కాంగానే ఇమ్యంటున్నబరే గాని, 'ఇంత' ఇమ్మని నిర్బంధం చెయ్యటం లేదు. ఆయనకి కూడా కొన్ని సరదాలుంటాయి— చూడండి!" అని తన పని సవ్యంగానే చేసినట్టు తృప్తిపడి రాఘవరావు ముఖంలోకి చూశాడు. రాఘవరావు శాస్త్రిని పొడుచుకున్నట్టూ కాకుండా, పొడుచుకోనట్టూ కాకుండా అటొక రకంగా శాస్త్రి ముఖంలోకి చూశాడు.

అవధాని పిల్లిగడ్డనీ కాస్త పరీక్షగా చూసి, "ఏమిటో ఆయన దాదాపుగానే, ఆ రెండెకరాలూ అమ్మి, ఎనిమిది వేలూ చేతబట్టుకుంటే, నాలుగు వేలదాకా కట్నం ఇచ్చిన ఘనుడా తగ్గుతుంది... రెండు మూడు వేలదాకా ఖర్చుపెట్టి పెళ్లి చెయ్యగ్గు. పైగా వెయ్య రూపాయలుదాకా మిగులుతుంది. కూడాను... ఎందరు చెప్తేనేం? ఆయనకి అది నచ్చటం లేదు..." అన్నాడు.

"నువ్వు నూరు చెప్పు—బచ్చ చెప్పు—నేను ఆ పని మాత్రం చెయ్యను—చేయను ఒక్క ఎకరం పొలం కొనటమేగా పుట్టది కూడా అమ్మి చెయ్యటమా?—అదెప్పటికీ జరగదు! పైగా ఆ పొలం ఎలాంటిదని?—ఇసుక అమ్మజూపితే కొనేవాళ్లు లక్ష మంది వుంటారు గాని, తిరిగి ఎప్పుడేనా రొనాలం పెంటు భూమి అలాంటిది దొరుకుతుందా? నేను అది అమ్ముకోను అక్కర్లేదు—నాకు సొమ్మూ మిగలక్కర్లేదు—పిల్ల పెళ్లికి ఎలాగో సంపాదించుకొంటాడులే!—బంగారంలాంటి ఆ పొలం మా పిల్లలు అనుభవించాల్సిందే?—ఆడపిల్లలు, మగపిల్లలు కూడా?" అని తన అభిప్రాయాన్ని ఖచ్చితంగా అవధానితో చెప్పాడు యాజులు. అయితే వీరిద్దరి సంభాషణా రాఘవరావుకీ, శాస్త్రికీ వినిపించేటందుకు తగ్గట్టుగా లేదు. అందుకని వారు కుతూహలంతో కొద్దిక్కి తమ కూతురు విస్తా వచ్చినప్పుడు యాజులు కట్నం కానుకల ప్రస్తావించకుండానే పిల్లని చూసుకోవలసిందని, పిల్ల గనక నచ్చినట్లయితే మిగిలిన విషయాలు తర్వాత మాట్లాడుకోవచ్చునని చెప్పాడు. ఆ మాట మీద రాఘవరావు, భార్య, కొడుకు వచ్చి పిల్లని చూసి వెళ్లారు. పిల్ల బాగానే వుంది గనక చేసుకోవచ్చు నమకున్నారు తమ, భార్యా కూడా. కుర్రాడు ఆ పిల్లనే తప్ప చేసుకోనన్నట్లుగా వ్యక్తీకరించాడు. మిగిలినవన్నీ కుదిరి పట్టయితే అలాగే చేసుకోవచ్చునని అనుకున్నాడు రాఘవరావు.

పిల్లని చూసుకున్నాక తరువాతి విషయాలు మాట్లాడటానికి వస్తుడైతే సిద్ధపడ్డారో వెంటనే ఈ సంబంధం తప్పకుండా నిశ్చయమౌతుందని, తమ కట్నాలు, కానుకల రూపంలో ఏమిచ్చినాగాని ఫరవాలేదని నిర్ణయించుకున్నాడు యాజులు. అందుచేతనే రాఘవరావు అన్ని సార్లు అడిగినాగాని, పాలానికి బదులుగా లెక్కం ఇస్తానని అనలేదు యాజులు.

యాజులు, అవధాని చెప్పే మాటలవల్ల నైతేనేమి, తన కొడుకు ఆ పిల్లని పెళ్లాడటానికి సంసిద్ధుడుగా పుండటంవల్ల నైతేనేమి రాఘవరావుకి కూడా లోపల్లోపల ఈ సంబంధానికి అంగీకరించాలనే అభిప్రాయం కలగటం ప్రారంభించింది. అయితే తనంతటు తనే ఆ విషయం బైటపెట్టడం ఇష్టంలేక వూరుకున్నాడు.

"సరే! అయితే!—మరి మాకు సెలవు ఇప్పిస్తారా?—" అంటూ సాభిప్రాయంగా రాఘవరావువారి ముఖంలోకి చూసి, పైమీది ఖండువా ఒక సారి దులిపి, తిరిగి బుజాన వేసుకొని లేచి నుంచున్నాడు శాస్త్రి.

"బావగారూ! అన్యథా భావించవద్దు! ఒకరి అభిప్రాయాలు ఒకళ్లం తెలుసుకున్నాం కనక మరి నాకు సెలవు ఇప్పిస్తే—" అన్నాడు రాఘవరావు యాజులుతో.

యాజులు కూడా రాఘవరావుతోపాటు లేచినుంచుని, వినయంగా "ఇంక తమ దయ అంటే చేసేం చెప్పను?—తమ దయ అలా వుంచి!—ఇంతకీ మా అదృష్టం ఇలా వుంది. మీతో విద్యుక్తమందాలని ఎంత ఇదయానుకున్నారు?—" అన్నాడు.

"ఏమిటో మనం అనుకుంటాం గాని, మన ఇష్టమా—చెప్పండి? దేనికేనా ఘటన అంటూ వుండాలనుకోండి!—అది లేనిదే మనం నిత్య ప్రయత్నం చేసినాగాని, ఏమీ ప్రయోజనం వుండదు—" అన్నాడు రాఘవరావు.

"తమరు కాస్త దయదలిస్తే ఈ పెళ్లి మన చేతుల్లో పనే!—మరి మీరేమో లెక్కమేగాని సనికిరాదంటున్నారాయె!—" అని అవధాని అనేసరికి శాస్త్రి వెంటనే అందుకున్నాడు.

"ఇందులో ఎవరు సర్దుకుపోయినా అంతే ననుకోండి! యాజులుగారు కూడా కాస్త మనస్సు మార్చుకుని, లెక్కం ఇవ్వటానికి అంగీకరిస్తే ఇక సేవీ ఏముంది?—" అని అడిగాడు.

"అవుననుకోండి! కాని ఒక్కటి మాత్రం నేను స్పష్టంగా చెప్పగలను. అన్నీ అందరికీ నచ్చాక, ఈ చిన్న విషయంకోసం సంబంధం వెదగొట్టుకోవడం నాకు ఎంతమాత్రం ఇష్టం లేదు సుమండీ?—" అన్నాడు అవధాని.

"కాని ఏంచేస్తాం?—ఎవరూ మనసులు మార్చుకోనప్పుడు?—ఇది తప్ప ఇంక గత్యంతరం లేదు—అది వారిరువురి మీదా ఆధారపడి వుంది. మధ్యన మనం ఏంచెయ్యగలం—చెప్పండి?—" అన్నాడు శాస్త్రి—రాఘవరావు ముఖంలోకి, యాజులు ముఖంలోకి చూస్తూ.

రాఘవరావు, యాజులు కూడా ఆలోచనలో పడ్డారు.

ఇంత చిన్న విషయం కోసమని, మిగిలిన అంశాలన్నీ నచ్చిన సంబంధం వదులుకోవటంలో అర్థంలేదనిపించింది రాఘవరావుకి. కాని వ్యక్తిగతంగా ఆయనకి తనకీ—ఆనాటి రాజీ మార్గానికి రావటానికి మనస్కరించటం లేదు. అలాగని సంబంధం వదులుకుంటే, ఆ పిల్లనే తన పెళ్లాడనన్న తన కొడుకు, కుర్రవాడి కిష్టమైన పిల్లనే చెయ్యాలన్న తన భార్య ఏమంటారో అనిపించింది. ఏంచెయ్యటానికీ పాలుపోక ఆలాగే మంచునిపోయాడు రాఘవరావు—ఒక్క క్షణంసేపు.

రాఘవరావు, శాస్త్రి లేచి నుంచునేసరికి యాజులు కూడా కొంచెం ఖంగారు పడ్డాడు. పిల్లకొడుకు తన కూతురునే చేసుకుంటానని పట్టుపడుతూ వుండటంవల్ల తనకి ఏ విధంగానూ భయంలేదని అనుకుంటున్నవాడల్లా, అంతవరకూ వున్న ధైర్యాన్ని పోగొట్టుకుని నీరసపడిపోయాడు. తీరా పిల్లు పెళ్లిపోతే, తనకి ఎంత మోజుగా వున్నాగాని తండ్రి మాటని కాదనగలిగే ధైర్యం గనక పెళ్లికొడుక్కి లేకపోయినట్లయితే తను చాలా చింతించవలసి వస్తుంది. అందుచేత కాస్త ముందు జాగ్రత్తలో వుండటం మంచిది. ఎంతయినా పిల్లనిచ్చుకునేవాడు తనే గనక తప్పని సరిగా తనే ఏదో విధంగా వ్యాపారం కుదిరేటట్టు చూసుకోవాలిగాని తను కూడా మగ పెళ్లివారికి మల్లేనే బింకంగా వుంటే కుదరదు. అందుకే తన తరపున మాట్లాడేటందుకు ఘటికుడు, వ్యవహార్తి అయిన అవధానిని మధ్యవర్తిగా తెచ్చుకున్నాడు. అవధాని కూడా బాగానే నడుపుకు వచ్చాడు ఇంతవరకూ. కాని ఇప్పుడు అనుకోని విధంగా తిరిగింది. కాబట్టి అవధాని మరింత జాగ్రత్తగా వ్యవహరించి పొనుకూలపరచాలి. ఈ అభిప్రాయాన్ని తన చూపుల ద్వారా వ్యక్తపరుస్తూ అవధానివేపే చూశాడు యాజులు.

(మిగతా 6 వ పేజీలో)



ప్రెసిడెంట్ ప్రసాద్ గత 9 వ తేదీన నాగార్జునకొండకు వచ్చినపుడు అక్కడి పురాతత్వ శాఖ మ్యూజియంలో గల శిల్పావశేషాలను శ్రద్ధగా పరిశీలించారు

ప్రెసిడెంట్ ప్రసాద్ గత 9 వ తేదీన నాగార్జునకొండను సందర్శించినపుడు అక్కడి శిల్ప శిథిలాలను శ్రద్ధగా పరిశీలించారు

భూస్వామ్య సంస్కరణలు-15

ఆయవ్యయాలలో పల్లె-బస్తీ తేడాలు

ఆయవ్యయాల అవినాభావసంబంధం. విచిత్రమైనది. ఆదాయం పెరుగుతున్నకొలదీ వ్యయం కూడా పెరుగుతూ వుంటుంది. కాని వ్యయంతోపాటు ఆదాయంమాత్రం అన్ని సందర్భాలలోను పెరగదు. ఆదాయం తగ్గుతున్న సందర్భాలలో వ్యయం కూడా తగ్గుముఖం చూపదు. అయితే, వ్యయం తగ్గుముఖం చూపకపోయినా, ఆదాయం మాత్రం దానికోసం వేచివుండదు. ఈవిధంగా ఆయవ్యయాలనేవి పరిస్థితుల ప్రభావాన్ని బట్టి విచిత్రంగా పరిణామం చెందుతూ వుంటాయి.

కొన్ని పరిస్థితులలో ఆదాయం స్థిరంగా వుండిపోతుంది. వ్యయంమాత్రం నిలకడగా వుండదు. వ్యయం తక్కువగా వుంటే ఆదాయంలో మిగులు కనిపిస్తుంది. వ్యయం హెచ్చుగా వుంటే ఆదాయం సరిపోవచ్చు. లేదా అప్పు అవసరం కావచ్చు. ఇందుకు ఉదాహరణంగా వెలసరి జీతాలవారిని చెప్పుకోవలసి వుంటుంది.

కొన్ని సందర్భాలలో వ్యయం దాదాపు స్థిరంగా వుంటుంది. కాని ఆదాయం మాత్రం హెచ్చుతూ తగ్గుతూ వుంటుంది. దానివిబట్టి ఆదాయంలో మిగులు, తరుగులు కనిపిస్తూ వుంటాయి. ఇందుకు ఉదాహరణంగా వర్తకులను, వ్యాపారులను పేర్కొనవచ్చు.

కొన్నిచోట్ల ఆయవ్యయాలలో హెచ్చు తగ్గులనేవి ఏవిధంగాను నిలకడగా వుండవు. సాలువివరను కాని ఏ సంగతి అర్థంకాదు. నష్టం వుంటుందో. లాభం వస్తుందో నమ్మకంగా చెప్పడం చాలా కష్టం. ఇందుకు నిదర్శనంగా రైతులను—అందులోను సన్నరకం పల్లెటూరు రైతులను చెప్పుకోవచ్చు.

కనక పరిస్థితులనుబట్టి (మార్కెట్‌ను బట్టి) సందర్భాన్నిబట్టి (వృత్తి వ్యాపారాలను బట్టి) ప్రాంతాన్నిబట్టి (పల్లె—పట్టణం తేడాను బట్టి) ఆయ వ్యయాలనేవి మారుతూ వుంటాయని మన మిప్పుడు స్థూలంగా చెప్పుకోవచ్చు.

ఈ పరిస్థితులలో భూస్వామ్య సంస్కరణలు అమలు జరపడంలో రైతుల ఆయవ్యయాలకు దేనిని ప్రమాణంగా తీసుకోవాలి? రైతు చేసే వృత్తినా? రైతుచేసే వ్యాపారాన్నా? రైతు నివసిస్తున్న ప్రాంతాన్నా?

రైతుచేసే వృత్తి వ్యవసాయం. దానిలో మార్పులేదు. కాని రైతు తాను వండించుకున్న పంటలను మార్కెట్‌లో సకాలంలో అమ్ముకొని డబ్బు చేసుకొనగలడమనేది వ్యాపారం. ఈ విషయంలో రైతు విస్సపోయుడు. ప్రభుత్వం ముందుకువచ్చి పంటలకు తగిన ధరలను గ్యారెంటీ యిచ్చినా, ఇంత పంటకు ఇంత ఆదాయం స్థిరంగా వుంటుందనే సమ్మకం వుండదు. కాగా కనీసపు ఆదాయానికి మాత్రం గ్యారెంటీ వుంటుంది. అది కూడా మార్కెట్‌లో అమ్ముకొనడానికి తగినంత మిగులు పంటవున్న వారికే సాధ్యపడుతుంది. కనకనే ప్రతి రైతుకు సామాన్య భూపతి అనేది అవసరమౌతున్నది. దానినే భూస్వామ్య సంస్కరణలలో కనీసపు భూపతిగా పేర్కొంటున్నారు.

ఇక రైతు నివశించే ప్రాంతం సామాన్యంగా పల్లెటూరు. పల్లెటూరి జీవితానికి, పట్టణంలో జీవితానికి చాలా వ్యత్యాసం వుంటుంది. పల్లె బతుకులో వస్తువులకేగాని, డబ్బుకు ప్రాధాన్యం తక్కువ. పట్టణ జీవితంలో ఆదాయానికే గాని. వస్తువుకు ఎలాంటి ప్రాధాన్యం వుండదు. పల్లెటూరులో బస్తా ధాన్యం ఇంట్లోవుంటే ఎలాగైనా జీవితాన్ని కొనసాగించవచ్చు. పట్టణంలో బస్తా కాదు, పది బస్తాలు ఇంట్లో నిల్వ వున్నా జీవితాన్ని కొనసాగించడానికి వీలుపడదు. పల్లెవాసి నిత్య జీవితంకోసం వ్యాపారి కా నవసరం లేదు. శ్రామికుడుగా వుంటే సరిపోతుంది. పట్టణ వాసి శ్రామికుడుగానే కాదు, వ్యాపారిగా కూడా బ్రతక నేర్వాలి. ఈ విధంగా పల్లెకు—పట్టణానికి మధ్య తేడా వున్నప్పుడు, పల్లెలలో నివసిస్తున్న రైతులకోసం అమలుజరిపే భూస్వామ్య సంస్కరణలలో, పట్టణాలవారి ఆయవ్యయాలను ప్రమాణంగా తీసుకోవడం న్యాయం కాగలదా? న్యాయమేనని ఈనాడు కొందరు వాదిస్తున్నందున ఇందుకు సంబంధించిన విషయాలను కూడా ఆంధ్రప్రాంతపు పరిస్థితులను బట్టి పరిశీలించడం అవసరమవుతున్నది.

పల్లెలు-పట్టణాలు

నాస్తవానికి ఏది పల్లె? ఏది పట్టణం? ఆకారాన్నిబట్టి రహదార్లు, తంతి—తపాలా ఏర్పాట్లు, పరిశ్రమలు మార్కెట్ సౌకర్యాలు, పనిచేసుకొనే సదుపాయాలు కేంద్రీకరించబడి వున్న వానిని పట్టణాలని, అలాంటి వేమీలేని వానిని పల్లెటూళ్లని పిలుస్తూ వుంటారు. కాని జనాభాసుబట్టి పల్లెలను, పట్టణాలను కొన్ని తరగతులుగా జనాభా లెక్కల నివేదికలో విభజించారు. అయిదు వేలకు మించిన జనాభావుంటే బస్తీగాను, లక్షకుమించిన జనాభావుంటే పట్టణంగాను పరిగణించారు. ఈ నిర్వచనం ప్రకారం జనాభావారీగా ఆంధ్ర ప్రాంతంలోవున్న పల్లెలు బస్తీలు, పట్టణాలు ఇవి:—

జనాభా	రాయలసీమ	సర్కార్లు
500 తక్కువ	1792	6121
500–1000	1256	2054
1000–2000	1418	2054
2000–5 00	773	1721
	5,239	11,950
5 వేలు–10 వేలు	84	247
10 వేలు–20 వేలు	17	51
20 వేలు–50 వేలు	11	18
50 వేలు–1 లక్ష	3	6
లక్షకుపైన	0	4
	5,354	12,276

దీనినిబట్టి ఆంధ్రప్రాంతంలో లక్షకుపైబడిన జనాభాతో పట్టణాలుగా పరిగణించదగినవి నాలుగు. అయిదువేలకు మించిన జనాభాతో బస్తీలుగా పరిగణించదగినవి 44 పోగా, అయిదువేలకులోపు జనాభావుండి పల్లెలుగా పరిగణించదగినవి 17,189 వరకు వున్నాయి. మొత్తంమీద చెప్పుకోవాలంటే ఆంధ్రప్రాంతంలోని గ్రామాలలో హెచ్చుభాగం సగటున రెండువేల జనాభాతో వుంటున్నవి. దాదాపు 11,223 గ్రామాలు వెయ్యికి లోపు జనాభాతో కుగ్రామాలుగా వున్నాయి. వీనిలోనే సుమారుగా 84 మంది వరకు గ్రామీణులు నివశిస్తున్నారు.

కనక ఆంధ్రప్రాంతంలో వ్యవసాయ మనేది చాలవరకు చిన్న చిన్న గ్రామాలవరంగా వుంటున్నది. ఆ గ్రామాలకు రహదారి సౌకర్యాలు తగినంతగా వుండవు. ప్రకృతి దయాధర్మం మీదనే హెచ్చుగా ఆధారపడుతూ అక్కడివారు నివసిస్తూ వుంటారు. మన రాష్ట్రం వెనకబడి వున్నదనడానికి ఇదొక చిహ్నంగా వుంది.

ఇలాంటి గ్రామాలలో నివసిస్తున్నవారిలో వృత్తులవారీగా వున్న నివృత్తులు ఇవి:—

వృత్తులవారు	రాయలసీమ	సర్కార్లు
1. రైతులు	53	43
2. కౌలుదార్లు	6	9
3. వ్యవసాయకూలీలు	15	26
4. భూస్వాములు	3	2
	77	80
5. వ్యవసాయేతరవృత్తులు	7	9
6. వాణిజ్యం	3	3
7. రవాణా	...	1
8. ఇతరం	13	7
	100	100

ఈ వర్గీకరణమనుబట్టి ఆంధ్రప్రాంతంలోని గ్రామాలలో సగటున మూటికి 84 మందివరకు వ్యవసాయం వర్గాలు గ్రామాలలో నివసిస్తూ వున్నాయి. మిగిలినవారు వ్యవసాయేతర వృత్తులకు సంబంధించిన వారుగా వున్నారు. అందులోను రవాణా అంటే బస్సులు, లారీ సర్వీసులు కలవారు చాలా తక్కువగా వున్నారు. వర్తక వాణిజ్యం చేసేవారు కూడా స్వల్పమే. కనక రైతులు పండించుకున్న పంటలకుతగిన మార్కెట్ అనేది గ్రామాలలో వున్న రహదారి సౌకర్యాలు, వర్తక వాణిజ్య వర్గాలమీద చూస్తే దాదాపు పూజ్యంగా వుందనే భావించాలి.

ఆంధ్రప్రాంతాలలోని గ్రామీణ ప్రాంతాల పరిస్థితులు ఇలా వున్నప్పుడు అక్కడ రైతులు పండించుకొనే పంటలు ఏమౌతున్నాయి? ఆ పంటలకు ఎంత ధర రైతులకు గిడుతున్నది? ఈ ప్రశ్నలకు ఆర్థిక శాస్త్రజ్ఞులు కింది సమాధానాన్ని చెబుతున్నారు:—

"రైతులు తమ పంటలలో మూటికి 8 వంతులను నిత్యావసరాలకు వినియోగిస్తారు. మూటికి 15 వంతులు కూలీలకు, కౌలురేట్లకు పోతుంది. మూటికి 35 వంతులు అమ్ముకుంటారు." ఇది గ్రామాలలో పరపతి సౌకర్యాలను అంచనా వేసిన రిజర్వు బ్యాంకు నివేదికలు వేసిన అంచనా.

ఇందులో రైతులు సామాన్యంగా అమ్ముకొనే మూటికి 35 వంతుల పంటలను కొనేది ఎవరు? వ్యవసాయ కూలీలు, వ్యాపారులు, లేదా ధాన్యాదులు నిల్వచేసే భూస్వాములు. ఈ విధంగా రైతుల పంటలు ఎక్కడికక్కడ స్థానికంగానే చాలవరకు సర్దుల్లు అవుతున్నాయి. కనకనే గ్రామాలలో జరిగే వాడకాలలో మూటికి 45 వంతులకు డబ్బుతో సంబంధం లేదని పన్నుల దర్యాప్తు సంఘంవారు (మత్తయ్ కమిషన్) కూడా చెప్పారు.

మద్రాసు యూనివర్శిటీ ఆర్థికశాస్త్ర జ్ఞుడు శ్రీ జకరియాస్ 1948—49 ధరలను బట్టి మరొక అంచనా చెప్పాడు.

"ఆంధ్ర రైతుల ఆదాయంలో రెండు కోట్లు వ్యవసాయపు పనిముట్లకు (కమ్మరి, వడ్రంగి వగైరాలకు), అప్పులమీద వడ్డీలకు నాలుగు కోట్లు (భూస్వాములకు), విత్తనాలకు పదికోట్లు (తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా), పశువులకు 74 కోట్లు (తిరిగి వ్యవసాయానికి పెట్టుబడిగా), కళ్లాలలోను, తదితరంగాను వృథా పోయేది ఏడు కోట్లు. మొత్తంమీద 97 కోట్లు అంటే మొత్తం వ్యవసాయపు ఆదాయంలో (236 కోట్లు) దాదాపు రెండున్నర వంతులు రైతుల చేతిలోనుంచి పోతున్నది."

దీనినే మన మిలా చెప్పుకోవచ్చు. రైతులు పండించిన పంటలలో గ్రామాలలో మార్కెట్‌కు వచ్చేదానిలో హెచ్చుభాగం వ్యవసాయ కూలీలకు, వ్యవసాయానికి సంబంధించిన ఇతర వృత్తులవారికి, భూస్వాములకు చెందుతున్నది. ఇలా రైతులనుంచి చేతికి వచ్చిన పంటలను సొంత వాడకానికే హెచ్చుమంది వినియోగించుకుంటున్నారు. పోగా, భూస్వాములవద్ద అప్పుల మీద వచ్చే వడ్డీల బాపతుకూనివ్వండి, స్థానికంగా కాని చేసే నిల్వలలో కానివ్వండి హెచ్చుగా పంటలు మిగిలిపోతున్నవి. దానికే చివరకు మార్కెట్ ధర హెచ్చుగా వలుకుతున్నది. దానికే హెచ్చు ఆదాయం డబ్బు రూపంలో చేతికి వస్తున్నది.

నిత్యజీవిత ఖర్చులు

ఈ విధంగా నివాస ప్రాంతాన్నిబట్టి కూడా వ్యవసాయమే జీవనాధారంగా వున్న వారికి చేతికి వచ్చే ఆదాయాలలో వ్యత్యాసాలు వుంటున్నాయి. ఇక జీవన వ్యయం కూడా ఎలా వున్నదో తెలుసుకుంటేనే గాని రైతుల ఆయవ్యయాల సంగతి మరింత స్పష్టంకాదు.

పన్నుల దర్యాప్తు సంఘంవారు బస్తీలలోను, పల్లెటూళ్లలోను వాడకం ఖర్చులు ఎలా వుండేది పరిశీలించబడేటి ఒక బాబితాను తయారు చేశారు. దాని వివరాలు ఇవి:—

ఆదాయాలు	తలసరిని పల్లెలో	తలసరిని బస్తీలో
1–50 రూపాయలు	10.28	14.31
51–100 రూ.	15.78	18.08
101–150 రూ.	21.44	23.84
151–300 రూ.	27.81	31.93
300 రూ. పైన	46.23	59.01
సగటున	21.13	28.91

ఈ లెక్కలలో కొన్ని తప్పులువున్నా తలసరిని చూస్తే పల్లెలలో కంటే బస్తీలలోనే హెచ్చుగా ఖర్చులు అవసరమనిదీనినిబట్టి స్పష్టమవుతున్నది. మరొక విశేషం ఏమంటే నెలకు 300 రూపాయలు లేదా సాలుకు 3,600 రూపాయలు ఆదాయం కలవారు బస్తీలో వున్నా, పల్లెలో వున్నా చేసే ఖర్చులు తగినంత వ్యత్యాసంతోటే వుంటున్నాయి. కాని, 300 రూపాయలకు మించిన ఆదాయం కలవారికి బస్తీలో పెరిగినంత ఖర్చు పల్లెలో పెరగడంలేదు. భూస్వామ్య వ్యవస్థలో వున్న కీలకం ఇక్కడేవుంది. బస్తీలలో ఆదాయంతోపాటు వ్యయం పెరుగుతుంది. పల్లెలలో ఆదాయంతోపాటు వ్యయం పెరగదు. కనకనే నేటి భూస్వామిక వ్యవస్థలో రైతులు నానాటికి వ్యవసాయ కూలీలుగా మారిపోతున్నారు. భూస్వాములు మరింతగా భూస్వాములౌతున్నారు. ఈ అసమానత్వాన్ని తొలగించడమనేది భూస్వామ్య సంస్కరణలు అమలు జరిపినప్పుడు మాత్రమే సాధ్యపడుతుంది.

బస్తీలలో ఆదాయం పెరిగినకొలదీ తలసరిని చేసే ఖర్చులు పెరుగుతాయి. ఆ విధంగా డబ్బు అనేది కేంద్రీకరింపబడకుండా చాలవరకు చెలామణిలోకి వస్తుంది. పల్లెలలో ఆదాయం పెరిగిన కొలదీ తలసరిని చేసే ఖర్చులు పెరగవు. అందువల్లనే కొందరి చేతులలో డబ్బు అనేది కేంద్రీకరింపబడి, చాలవరకు చామూలాగా చెలామణిలోకి రాదు. కాగా వడ్డీ వ్యాపారంలోనో, ఇతరత్రా పెట్టుబడులుగానో వినియోగించబడుతుంది. ఆ విధంగా పల్లెలలోని డబ్బు అనేది "భూస్వాములకు — పారిశ్రామికులకు", "భూస్వాములకు—చిన్న రైతులకు" మధ్య సంబంధాలను పెంచుతున్నది. దీనితో భూస్వామి కేవలం భూములకు స్వామిగా మాత్రమే కాక, వడ్డీ వ్యాపారిగా, పెట్టుబడిదారుగా పలురకాల పాత్రలను నిర్వహిస్తున్నాడు. ఇందుకు భూపతి పెద్ద ఆసరాగా వుంటున్నది. దానిని పరిమితం చేసినప్పుడు కాని గ్రామాలలో పంచదలా న్యాయంగా పంపిణీ కావు.

వస్తువుల వాడకం

పోతే, పల్లెలలో ఖర్చులు ఎందుకు ఎలా తక్కువగా వుంటాయి? బస్తీలలో ఖర్చులు ఎందుకు ఎలా హెచ్చుగా వుంటాయి?

ఇందుకు కూడా తగిన సమాధానాన్ని తన్నుల దర్యాప్తు సంఘంవారే యిచ్చారు. నిత్యజీవిత వినియోగ ఖర్చులలో పల్లెలకు, పట్టణాలకు గల తేడాలను పరిశీలించబడేసి, కింది వివరాలను తమ నివేదికలో ఉదాహరించారు:—

(1) ఆహారం కింద—పల్లెలలో మూటికి 64.10 వంతులు. బస్తీలలో మూటికి 51.50. (వీనిలో తృణ ధాన్యాలు, పప్పులు, మానెలు, కూరగాయలు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు, వండ్లు, ఉప్పు, సుగంధ ద్రవ్యాలు, పంచదార, బెల్లం వగైరాలన్నీ చేర్చారు.)

(2) ఇతరత్రా ఖర్చులు—పల్లెలలో మూటికి 35.90; బస్తీలలో 48.50. (ఇందులో వస్త్రాలు, గృహవసతి, ఇంటి పనిముట్లు, పంట సామగ్రులు, పాగాకు, కాఫీ, తేయాకు, పాడ రక్షణలు, పంటచెరుకు, వైద్యం, విద్య, విల్లత సామానులు, వినోద వస్తువులు, అద్దెలు, శుభ కార్యాలు వగైరాలన్నీ చేర్చారు.)

దీనినిబట్టి పల్లెటూరులో బ్రతకడానికి హెచ్చు ఖర్చులు (మూటికి 64 వంతులు) ఆహారంమీద, బస్తీలలో బ్రతకడానికి హెచ్చు ఖర్చులు (మూటికి 48.50 వంతులు) ఆహారేతర సౌకర్యాలకు కావాలని నిర్ధారించారు. ఇందులో పల్లెలలో తిండి ఖర్చు స్థానికంగా లభ్యమయ్యే తిండిగింజలు వగైరాలమీద ఆధారపడి వుంటుంది కనక వానికి డబ్బుతో హెచ్చుగా పని వుండదు. ఇక బస్తీలలోపలి ఇతరత్రా ఖర్చులు పల్లెలలో అంతగా చేయవలసిన అవసరం వుండదు.

అయినప్పటికీ డబ్బు అవసరం లేకుండా జరిగే ఖర్చులను కూడా డబ్బుకింద లెక్కగట్టి కింది వివరాలు యిచ్చారు:—

(1) ఆహారానికి—పల్లెలలో మూటికి 63.10 వంతులు. బస్తీలలో మూటికి 14.90 వంతులు.

(2) ఇతరత్రా సౌకర్యాలు—పల్లెలలో మూటికి 44.60 వంతులు. బస్తీలలో 5.30 వంతులు.

దీనినిబట్టి పల్లెలలో ఆహారపు ఖర్చు, ఇతరత్రా ఖర్చులు ఎంత హెచ్చుగా వెచ్చుకుంటారో అంత

విపర్యయం

(5 వ పేజీ తరువాయి)

అవధాని, యాజులు చూపుల్లోని అంతర్యాన్ని గ్రహించినవాడై కార్యనిర్వాహకుడు వూగు కున్నాడు.

"కూడండి! ఇలాంటి నాటల్లో మీలాంటి వాళ్ళు వెళ్ళకూడదనుకోండి!—ఇది తమరూ, తమరూ సంప్రతించుకోవలసినవే! కాని సాహసించి నా అభిప్రాయం మనవి చేస్తున్నాను. పిల్ల, పిల్లాడు ఒకరికొకరు నచ్చారు. సంప్రదాయాలూ అవీ అంటారా?—ఎవరిలోనూ వేలెత్తి చూపించటాని కేమీ లేదు—కట్నాలు, కానుకల విషయంలో కూడా పుభయులకీ పట్టింపులూ లేవు. అభిప్రాయ భేదాలూ లేవు. ఇక ఎటాచ్మీ వున్నదల్లా—ఆ ఇచ్చేది ఏ రూపంలో వుండాలన్నదేగదా?—నన్నడిగితే ఇదొక పెద్ద విషయం కానేకాదంటాను. ఇంతమాత్రానికే సంబంధం వదులుకున్నారనటం ఎవరికీ అంత మంచిది కాదు—అందుచేత ఎవరో ఒకరు—" అని అర్థోక్తిలో ఆపాడు.

"అదీ తమకే సెలవియ్యండి!" అన్నాడు శాస్త్రి.

"చెప్పేందుకేముంది?—ఆయన కట్టుబడల వదలంలేదు. అందుచేత మనం ఆయన ఇచ్చిన పాలం కట్టుగా పుచ్చుకుని—తరువాతి అంతగా కావాలంటే అది అమ్ముకోవచ్చును—శుభకార్యం కాస్తా అయిందనిపించటం ధర్మం—" అని సలహా చెప్పాడు అవధాని.

"అది బాగుంటుందంటారా?—" అన్నాడు శాస్త్రి.

"బాగుండకేం? నిక్షేపంలాగుంటుంది" అని ధీమాగా చెప్పాడు అవధాని.

"తరువాత ఇలాగ చేసినందుకు బాధపడరూ" అంకుతూ అడిగాడు రామవరావు.

"ఆ!—బాధపడేందు కేముందండి? మీ కిచ్చిన మీ పాలం మీ యిష్టం" అన్నాడు అవధాని.

"అయితే అబ్బాయి పేర వ్రాయాలంటే ఏర్పాటు చేయించండి!—" అని రామవరావు ముఖంలోకి సాభిప్రాయంగా చూశాడు శాస్త్రి. రామవరావు తల వంకించాడు. అందులోని అంతర్యాన్ని గ్రహించిన శాస్త్రి చాలా సంతోషించాడు లోపల—తన శాకచక్యాన్ని సమయస్ఫూర్తిని మెచ్చుకుని.

ఈ మాట వినటంతోటే అవధాని వారిరువురికీ మరింత దగ్గరగా జరిగి ఇంకా కొంచెం గొంతు తగ్గించి "చూడండి! తమరన్నట్టే చేయించవచ్చును గాని, ఇందులో ఒక్క ఇబ్బంది వచ్చి పడింది.—అదేమో వారు పిల్లకి పనువు, కుంకుమ క్రింద ఇచ్చేదాయె!—అలాంటప్పుడు వారంతటు వారయి పిల్లాడికి వ్రాస్తే తప్ప, మీలాంటివాళ్ళం చెప్పటం అంత బాగుండదేమో! మీరు కూడా ఆలోచించండి—పైగా ఎవరేనా చెప్పినాగాని అది జరగనివనే మనుకుంటాను—ఏమంటారా?—పెద్ద పిల్ల విషయంలో కూడా అలాగే రెండెకరాలూ పెళ్ళికూతురు పేరే వ్రాశారు—అందుచేత అలాగ అన్నాను—కాదూ కూడదు—అడగమంటే, అడు అన్నాడు అవధాని.

"అబ్బెబ్బే! ఎందుకులెండి అనాడే గాని లోపల గా కాదుటండి?—ఆ మీరు ముళ్ళు వేస్తారా ఇక అబ్బా యేవరు? అమ్మా యేవరు? ఇద్దరూ ఒకటేగా?—" అన్నాడు అవధాని.

"అవునసుకోండి!—కాని—" అంటూ ఇంకా ఏదో శాస్త్రి అనబోతుండగానే అవధాని ఆతని మాటకి అడ్డువచ్చి,

"ఇంకేమి అనకండి! పిల్లాడికి పిల్ల నచ్చింది. అన్నీ బాగున్నాయి. అయ్యా! రామవరావుగారూ! నా మనవి విని తమరు దీనికి అంగీకరించాలి" అన్నాడు.

"బాగుంది!...ఇంకా నయం! ఈ మాత్రానికి తమరు రింతగా చెప్పాలా?—అలాగే కానియ్యండి! పెద్దలు! తమరు చెప్పినట్టే చేద్దాం!" అన్నాడు రామవరావు.

"ఆ! యాజులగారూ! మొత్తానికి అదృష్టవంతుడివయ్యా! వారు అంగీకరించారు. మీకు గ్రద్ధి అదృష్టవంతురాలు కాండి—అనలు!—కనకనే వారి కోరిక అవుతోంది. ఇంక ఆలస్యం ఎందుకు? ఇలా వచ్చి వారి చేతులో తాంబూలం ముంచండి!" అన్నాడు అవధాని.

ఇంతవరకూ వీరి మాటలు వినకుండానే ఉన్నట్టున్న యాజుల ముఖంమీద హాస్యరేఖ కనిపించింది.

"అయ్యో! అప్పుడే తాంబూలాలా? కొంచెం వ్యవధి అయినా లేదుండా?"అన్నాడు రామవరావు.

"అనుకున్నాక ఆలస్య మెందుకు చెప్పండి? ఏమంత ప్రయత్నం కావాలని?—అవసరమైన వన్నీ ఇక్కడ మేం ఏర్పాటు చేయించమూ?" అన్నాడు అవధాని.

మొత్తానికి తాంబూలాలు పుచ్చుకోవడం అంతా సవ్యంగానే పూర్తయి పోయింది. రామవరావు, శాస్త్రి స్వగ్రామం చేరుకున్నారు.

వీరు వచ్చేసరికి రామవరావు వేలు విడిచిన మేనమామ వచ్చిఉన్నాడు. ఆయన రామవరావుని చూడటంతోటే "ఏరా! అబ్బీ! నువ్వేదో సంబంధ విషయంలో వెళ్ళానన్నారు—ఏమయింది?" అని అడిగాడు.

రామవరావు అన్నీ వివరంగా ఆయనతో చెప్పాడు. అంతా విని "అదేమిట్రా! ఆ యాజులు వల్లో పడ్డావూ?" అన్నాడు.

రామవరావు బంగారుపడుతూ "అదేమిటి మామయ్యా అలాగంటున్నావ్?" అన్నాడు.

"కాకపోతే ఏమిటి?— ఆ యాజులు పెద్ద కూతురుని మా వూరు కాదూ ఇచ్చాడు? వాళ్ళకీ ఇలాగే పాలం ఇచ్చాడు. మహా బాగుందని చేసుకున్నారు. తీరా చూస్తే ఏముంది? ఆ పాలం పేరుకే తప్ప, దానివల్ల ఏమీ రాదు. చివరకి అమ్మజాపితే చిల్లుకానీ కూడా రాదు. అయినా అంత తొందరపడ్డావేం?"

"తొందరపడటం కాదు గాని, అక్కడ పరిస్థితులు అలాగ వచ్చాయి. అలాగ చెయ్యవలసి వచ్చింది. అయినా అంత అన్యాయంగా ఉంటుందంటావా?" అని అడిగాడు రామవరావు.

"అంటావా ఏమిటి? యథార్థం అయితేనూ? తర్వాత నీకే తెలుస్తుందిగా!" అన్నాడు మేనమామ.

"అయితే ఏం చెయ్యమంటావ్?" అని సలహా అడిగాడు.

"ఇంకేమి? ఏం చేస్తావ్?—తాంబూలాలు కూడా ఇచ్చేశాక?"

"అంటే!"

"అంటే మీకుంటి?—ఇదమిజులు శాగా రెంటికాని గుణాలంతాబ్బున్న మా[illegible] గా వుంది.

ఈ స్థితితో ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైంది. అది ప్రాయికంగా "వ్యవసాయిక ప్రణాళిక ప్రణాళికలో ఒక్క వ్యవసాయంమీద వుంది. ప్లాను కాలంలో పెట్టదలిచిన అర్థపు 2069 కోట్లు రూపాయలు. అందులో వ్యవసాయం, కమ్యూనిటీ అభివృద్ధికి గాను 361 కోట్లు, సాగుకు 168 కోట్లు, సాగు ప్రణాళికల్లో సకలార్థ సేధక దృష్ట్యా 266 కోట్లు, కేటాయించబడింది. అంటే, రమారమి 700 కోట్లదాకా వ్యవసాయానికి గాని, దాని వుపాంగాలకుగాని అర్థపు మంజూరు ప్రణాళికలో వుంది. ఇంత మంజూరు వుండటమే కాదు. వ్యవసాయిక ప్రణాళికల్లో తీవ్రతలేదు. వత్తిడి లేదు. పరివర్తనవుంది. ప్రగతి వుంది. ప్రజాస్వామ్య రాజకీయ తకు మార్గంగా, ఆర్థికరంగంలో, వ్యవసాయంలో పరిణామాలను వుగ్గడించారు. ప్రాజెక్టులు, ఎరువు ఫ్యాక్టరీలు ఎంత పెద్దవిగా వున్నా, వ్యవసాయ ప్రణాళికలకు వుపాంగాలుగా ఏర్పరచబడినై.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వచ్చింది. 4800 కోటి రూపాయల వ్యయంతో కూడిన ప్రణాళిక. ప్రథమ ప్రణాళికవల్ల జాతీయ ఆదాయం 18 శాతం పెరిగింది. ఆహార పదార్థాల ఉత్పత్తి 20 శాతం పెరిగింది. దూది 45 పాళ్ళు, నూనె గింజలు 8 వంతులు హెచ్చుగా పాగినై. మైనరు ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలు, భారీ ప్రాజెక్టులద్వారా 60 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చినవి. విద్యుచ్ఛక్తి 40 కోట్ల కిలోవాట్లు పెరిగింది. ఇతర రంగాల సంగతి అట్లా వుంచినా, వ్యవసాయానికి దగ్గర వాటి స్థితి ఇది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయం, కమ్యూనిటీ అభివృద్ధికి 568 కోట్లు, సాగుబడి, విద్యుత్తుకు కలిపి 913 కోట్లు కేటాయించబడింది. అంటే వ్యవసాయ పనుల కోసం మొత్తంగా 900 కోట్లు వినియోగంకావచ్చు.

మొదటి ప్రణాళికలో 2069 కోట్లల్లో 700 కోట్లు వ్యవసాయానికి కేటాయిస్తే, రెండో ప్రణాళికలో 4800 కోట్లల్లో 900 కోట్లు మాత్రం వినియోగంలో చేయబడుతుంది. ఈసారి మొగ్గు వ్యవసాయంమీదలేదు. అది పరిశ్రమలమీదికి మొగ్గింది. దీనికి రాజకీయ కారణాలే గాక, సిద్ధాంతిక కారణాలు కూడా వుండివుండవచ్చు. దేశం గొప్పది కావాలంటే, పారిశ్రామికంగా అభివృద్ధి కానిది గొప్పది కాలేదన్న నెమ్మ పెరిగిన భ్రాంతి మనలో చాలమందికి వుంది. దానికారణంగానే ఈ ప్రణాళికలో కొక్క పరిశ్రమలమీద వుంది. మొదటి ప్రణాళిక వ్యవసాయిక ప్రణాళిక. రెండోది పారిశ్రామిక ప్రణాళిక.

యుగాల తరబడి వ్యవసాయిక దేశంగా వున్న మనం, ఒక్కసారిగా పారిశ్రామిక దేశం కావటం కష్టం. కానాలంటే అనేకంగా చిక్కులపాలు జాగ్రత్తగా ఉండటం నేర్చుకో! ఇప్పటి మట్టుకు పెళ్లి చేసెయ్యి. లేకపోతే ఏధిన నడతావు" అని సలహా యిచ్చాడు మేనమామ.

"నాకూ అలాగే తోస్తోంది. ఇక ముహూర్తం కూడా ఎంతో దూరం లేదు" అని నీరసంగా అన్నాడు రామవరావు.

గత 12 వ తేదీన ఖమ్మం పట్టణంలోని ఖమ్మం కాలేజిలో బి. యస్. సి. క్లాసుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. కళాశాల నిర్వాహకులు, ప్రిన్సిపాల్ శ్రీ చల్లా సత్యనారాయణగారు ఫొటోలో వున్నారు

లెబనాన్‌లో మంత్రివర్గ రాజీనామా

కొత్త పార్లమెంటు ఎన్నిక ఫలితంగా

బీరూట్, ఆగస్టు 15— లెబనాన్ కొత్త పార్లమెంటు ఎన్నికకు వెంబడినే ప్రధాని సయ్యద్ పి ఎల్‌సోల్ మంత్రివర్గం ప్రెసిడెంట్ చామోన్‌కు తన రాజీనామాను అందజేసింది.

ప్రస్తుతానికి అధికారంలో వుండవలసిందని ప్రెసిడెంట్ మంత్రులను కోరారు.

ప్రధాని ఎల్‌సోల్‌నే కొత్త మంత్రివర్గం ఏర్పాటు చెయ్యవలసినదిగా ప్రెసిడెంట్ చామోన్ కోరగలడనుకొంటున్నారు.

అమ్మాన్, ఆగస్టు 15—అమ్మాన్, డమాస్కస్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్, పాసింజర్ రైళ్లను నడ్చే ఆదివారంనుంచి గడువు లేకుండ నిలిపి వేయడానికి జోర్డాన్ హిజ్జాజీ రైల్వే నిర్ణయించినట్లు నేడు ఇక్కడ ప్రకటించబడింది.

జోర్డాన్ రైల్వే కొత్త ఈ నిర్ణయాన్ని గురించి సిరియన్ రైల్వే అధికారులకు తెలియజేసింది. కాని ఆకస్మికంగా రైళ్ల నిలిపివేత కారణం మాత్రం వివరించలేదు.

ఓమన్‌పై మంగళవారం భద్రతాసంఘంలో చర్చ

ఓమన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించిన బ్రిటన్ దురాక్రమణ జరిపిందని అరబ్బుల ఆరోపణ

న్యూయార్క్, ఆగస్టు 15—

ఓమన్‌పై బ్రిటన్ దురాక్రమణ జరిపిందన్న పది అరబ్ రాజ్యాల ఫిర్యాదును పరిశీలించడానికై భద్రతా సంఘం మంగళవారంనాడు సమావేశం కానున్నది.

మిత్రరాజ్యసమితిలోని అరబ్ రాజ్యవర్గం ఇక్కడ చాలా లోతులుగా చర్చ జరిపి, ఓమన్ సమస్య పరిశీలనకు భద్రతాసంఘం వెంటనే సమావేశం కావాలని కోరుతూ తీర్మానించారు. ఒక్క టునీసియా మాత్రం ఈ అభ్యర్థనలో చేరలేదు.

ఓమన్‌కై బ్రిటన్ తీసుకున్న చర్య పెద్ద యుద్ధం వంటిదని, అందువల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని అరబ్ రాజ్యాలు హెచ్చరించినవి.

"అరబ్ ప్రపంచంలోని ఆ భాగంలో (ఓమన్) ఏర్పడిన మహా విషమ పరిస్థితి దృష్ట్యా భద్రతా సంఘం వెంటనే చర్య తీసుకొనక తప్పదు" అని అరబ్ రాజ్యాలు భద్రతాసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఫ్రాన్సిస్కో ఉర్రుటియా (కొలంబియా)కు పంపిన లేఖలో పేర్కొన్నవి.

వివిధ రాజ్యాల ప్రతినిధులు న్యూయార్క్‌కు వెంటనే తిరిగి రావాలని కేబుల్స్ పంపబడినవి.

ఆరబ్ రాజ్యాలచే బ్రిటన్ దురాక్రమణ ఖండన

న్యూయార్క్ సమావేశం వివరాలు

న్యూయార్క్, ఆగస్టు 15—ఓమన్ పరిస్థితిపై చర్చకు భద్రతాసంఘం అత్యవసర సమావేశం జరుగవలెనని 10 అరబ్ రాజ్యాలు నేడు అధికారరీత్యా అభ్యర్థించినవి.

ఓమన్ స్వాతంత్ర్యాన్ని కాదన్వి, దాని సర్వసత్తాక ప్రతిపత్తిని భాతరుచెయ్యక, బ్రిటన్ సాయుధదళాలతో దురాక్రమణ జరిపిందని అరబ్ రాజ్యాలు భద్రతా సంఘం అధ్యక్షునికి పంపిన లేఖలో పేర్కొన్నవి.

ఈ లేఖపై క్రింది రాజ్యాలు సంతకాలు చేసినవి.

ఈజిప్టు, ఇరాక్, జోర్డాన్, లెబనాన్, లిబియా, మొరాక్కో, సవూదీ అరేబియా, సూడాన్, సిరియా, యెమన్.

అరబ్ వర్గంలోని 11 వ సభ్యత్వరేఖం టునీసి

"మిత్రరాజ్యసమితి ప్రణాళిక కింద బ్రిటన్ (బ్రిటన్) కల బాధ్యతలకు విరుద్ధంగా బ్రిటన్ చేసిన సాయుధ దురాక్రమణకు ఓమన్ ప్రజలు గురైనారు.

గత కొలదివారాలలో జరిగిన ఈ దురాక్రమణ పెద్ద యుద్ధం వంటిది. రాకెట్‌లు, బాంబర్‌లు, జెట్ విమానాలు, సాయుధ శకటాలు, పెద్ద తుపాకులు వినియోగించబడినవి.

బ్రిటన్ తన నౌకా, పదాతి, వైమానిక దళాలను కూడా ఓమన్‌పై దురాక్రమణలో వినియోగించింది.

ఇట్టి దురాక్రమణల ద్వారా బ్రిటన్ ఓమన్ సర్వసత్తాక ప్రతిపత్తిని భగ్నపరచింది.

చర్చ జరగవలసిందనే ప్రధానమైన విజ్ఞప్తిని ఇరాక్ చెయ్యగలదని ఆశించబడుతున్నది.

అయితే కనీసం ఏడు రాజ్యాలైనా ఈ విజ్ఞప్తిని అమోదించనిదే అజెండాలో ఓమన్ సమస్య చేర్చబడదు. ఈ మాత్రం మద్దతు, అయినా ఇరాక్‌కు లభించనదని పాశ్చాత్య వర్గాలు భావిస్తున్నవి.

ఓమన్‌పై భద్రతా సంఘంలో చర్చ

బ్రిటన్ వ్యతిరేకిస్తుందట

లండన్, ఆగస్టు 15— భద్రతాసంఘం అజెండాలో ఓమన్ సమస్యను చేర్చడాన్ని బ్రిటన్ వ్యతిరేకించ గలదని నే డిక్కడ అభిజ్ఞ వర్గాలు పేర్కొన్నవి.

బ్రిటన్‌పై భద్రతాసంఘానికి అరబ్ రాజ్యాలు చేసిన ఫిర్యాదుపై వ్యాఖ్యానించడానికి బ్రిటన్ విదేశాంగ శాఖ కార్యాలయం నేడు నిరాకరించింది.

మధ్య ఓమన్‌లో ఇటీవల జరిగిన కల్లోలం మస్కాట్, ఓమన్‌ల సుల్తానుకు సంబంధించిన ఆంతరంగిక విషయమనే వాదంపై భద్రతా సంఘంలో ఓమన్‌పై దర్యాప్తు బ్రిటన్ వ్యతిరేకించ గలదని కూడా అభిజ్ఞవర్గాలు వెల్లడిచేసినవి.



ఉమా గోల్డు కవరింగు ఆభరణములు

అనేక సంవత్సరములు మన్నికయుండి తృప్తినిచ్చు వస్తువుల పార్శిలు చార్జి రు. 1—6—0.

అరిందమ్ కోటు:

ఉమా

గోల్డు కవరింగు వర్క్స్

R. O. ఉమాకుమార్. కుటుంబమ్మలు.

మరియు మా సేల్స్ డిపోలు:

90, చెనాఖజార్ రోడ్డు, మద్రాసు.

531, శివాలయం వీధి, విజయవాడ

ఉత్తర ప్రత్యుత్తరములకు హెడ్ ఆఫీసు.

భారత తంతి తపాల శాఖ

నోటీసు

ఆంధ్ర సర్కిల్‌లో క్లరికల్ తదితర శిక్షణ కోర్సులు మెంటుకు ప్రకటన చేస్తూ 1957 జులై 29 నుంచి 31 వరకు జరిగేయుండు ప్రకటన విషయంలో, పూర్తి చేసిన దరఖాస్తులు తీసుకొనుటకు కడపటి తేది 30-8-57 వగ్గ పెడిగింపబడింది.

డైరెక్టర్ ఆఫ్ పి & టి,

ఆంధ్ర సర్కిల్.

ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో ముఖ్యమైన భేదం

రెండవ ప్రణాళిక యుగం. ఆర్థిక రంగంలో ప్లానింగ్ విధానంతోతో ప్రణాళిక యుగం ప్రారంభమైంది. పెట్టుబడిదారీ విధానంగా కేవలం పెట్టుబడిదారీ విధానంగా ఉన్న రోజుల్లో ప్రణాళికా విధానం లేదు. పెట్టుబడిదారీ విధానం విస్తరించి, నలుమూలలా వ్రాకి, కొంచెం క్షీణదశలోకి రాగా, దాని రక్షణకోసం ఒక వైపునుండి ఫాసిజం, మరో వైపునుండి కమ్యూనిజం, లేక సోషలిజం అవిర్భవించినవి. ఒకరు "ఆట్యార్కిక్‌ల" ఆర్థికత ప్రతిపాదిస్తే, మరొకరు 'కలెక్టివ్' ఆర్థికత ప్రతిపాదించారు. జాతీయపరం చేయటం రెండింటా మంచి మైతాదులోనే వుంది. రెండింటా "స్టేట్ కేపిటలిజం" లోని గుణాలు వుండనే వున్నై. రెండింటా ప్రణాళికల ఆర్థికత సాగించబడింది.

శ్రీ

ఆవుల

గోపాలకృష్ణమూర్తి

ఇండియాలాంటి మాధ్యమిక దేశాలు, అటు పెట్టుబడిదారీ విధానంలోగాని, అటు కమ్యూనిస్టు విధానంలోగాని మనసాగ్గక ఫాసిస్టు మార్గాని ఎన్నుకుంటాయి, కాబట్టి ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైంది. అది ప్రాయికంగా "వ్యవసాయిక ప్రణాళిక ప్రణాళికలో ఒక్క వ్యవసాయంమీద వుంది. ప్లాను కాలంలో పెట్టదలిచిన అర్థపు 2069 కోట్లు రూపాయలు. అందులో వ్యవసాయం, కమ్యూనిటీ అభివృద్ధికి గాను 361 కోట్లు, సాగుకు 168 కోట్లు, సాగు ప్రణాళికల్లో సకలార్థ సేధక దృష్ట్యా 266 కోట్లు, కేటాయించబడింది. అంటే, రమారమి 700 కోట్లదాకా వ్యవసాయానికి గాని, దాని వుపాంగాలకుగాని అర్థపు మంజూరు ప్రణాళికలో వుంది. ఇంత మంజూరు వుండటమే కాదు. వ్యవసాయిక ప్రణాళికల్లో తీవ్రతలేదు. వత్తిడి లేదు. పరివర్తనవుంది. ప్రగతి వుంది. ప్రజాస్వామ్య రాజకీయ తకు మార్గంగా, ఆర్థికరంగంలో, వ్యవసాయంలో పరిణామాలను వుగ్గడించారు. ప్రాజెక్టులు, ఎరువు ఫ్యాక్టరీలు ఎంత పెద్దవిగా వున్నా, వ్యవసాయ ప్రణాళికలకు వుపాంగాలుగా ఏర్పరచబడినై.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వచ్చింది. 4800 కోటి రూపాయల వ్యయంతో కూడిన ప్రణాళిక. ప్రథమ ప్రణాళికవల్ల జాతీయ ఆదాయం 18 శాతం పెరిగింది. ఆహార పదార్థాల ఉత్పత్తి 20 శాతం పెరిగింది. దూది 45 పాళ్ళు, నూనె గింజలు 8 వంతులు హెచ్చుగా పాగినై. మైనరు ప్రాజెక్టుల ద్వారా కోటి ఎకరాలు, భారీ ప్రాజెక్టులద్వారా 60 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చినవి. విద్యుచ్ఛక్తి 40 కోట్ల కిలోవాట్లు పెరిగింది. ఇతర రంగాల సంగతి అట్లా వుంచినా, వ్యవసాయానికి దగ్గర వాటి స్థితి ఇది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయం, కమ్యూనిటీ అభివృద్ధికి 568 కోట్లు, సాగుబడి, విద్యుత్తుకు కలిపి 913 కోట్లు కేటాయించబడింది. అంటే వ్యవసాయ పనుల కోసం మొత్తంగా 900 కోట్లు వినియోగంకావచ్చు.

మొదటి ప్రణాళికలో 2069 కోట్లల్లో 700 కోట్లు వ్యవసాయానికి కేటాయిస్తే, రెండో ప్రణాళికలో 4800 కోట్లల్లో 900 కోట్లు మాత్రం వినియోగంలో చేయబడుతుంది. ఈసారి మొగ్గు వ్యవసాయంమీదలేదు. అది పరిశ్రమలమీదికి మొగ్గింది. దీనికి రాజకీయ కారణాలే గాక, సిద్ధాంతిక కారణాలు కూడా వుండివుండవచ్చు. దేశం గొప్పది కావాలంటే, పారిశ్రామికంగా అభివృద్ధి కానిది గొప్పది కాలేదన్న నెమ్మ పెరిగిన భ్రాంతి మనలో చాలమందికి వుంది. దానికారణంగానే ఈ ప్రణాళికలో కొక్క పరిశ్రమలమీద వుంది. మొదటి ప్రణాళిక వ్యవసాయిక ప్రణాళిక. రెండోది పారిశ్రామిక ప్రణాళిక.

యుగాల తరబడి వ్యవసాయిక దేశంగా వున్న మనం, ఒక్కసారిగా పారిశ్రామిక దేశం కావటం కష్టం. కానాలంటే అనేకంగా చిక్కులపాలు కావలసి వస్తుంది. రష్యాలో స్టాలిన్ పాలనలో రైతులకూడా విశేషమైన సమాదాం ఇట్లాగే సంభవించింది. రష్యాకూడా పెద్దగా వ్యాపసాయిక దేశం. దాన్ని సోషలిస్టు దేశంగా మార్చాలన్నా, పారిశ్రామికతలో రాణుకు వచ్చేటట్లు చెయ్యాలన్నా, వ్యవసాయాన్ని కట్టిపెట్టి, పరిశ్రమల్లోకి నొక్కు పెట్టుకొని కొట్టుకు పోవలసి వచ్చింది. వ్యవసాయరంగంలో ఉత్పత్తి లేదని చిక్కు గనక, ఉత్పత్తి పెంపకం కోసమని ఆ రంగంలో సహకార వ్యవసాయిక విధానాన్ని, సమష్టి వ్యవసాయ క్షేత్రాల్ని స్థాపించి, రైతులోకం విముఖంగా వుంటే, లొంగదీసి 60 లక్షలకు పైగా రైతాంగాన్ని పొట్టన పెట్టుకొని, రైతుల శవాలమీద వ్యవసాయ క్షేత్రాల్ని నిర్మించారు.

మనం ఆ మార్గం అంగీకరించకపోయినా, తిరస్కరించలేదన్నది ద్వితీయ పంచవర్ష ప్రణాళిక రుజువు చేస్తుంది. ప్రణాళికకు ప్రతిపాదనలకు తోడు, దేశంలో 1,600 సహకార వ్యవసాయ క్షేత్రాల్ని నిర్మించాలని ముఖ్యులు ప్రవచిస్తున్నారు. స్థానులో వ్యవసాయ రంగంలో సహకార వ్యవసాయాన్ని పెంపొందించాలనీ, దానికి మూడు విధానాలు సూచన చేశారు:— (1) భూకామందుడుకాని వృక్షులు వారి స్వత్వాన్ని కోల్పోకుండా, కామందులుగానే వుంటూ, సహకార సంఘంలో తమ భూమిని మేనేజిమెంటుక్రిందికి ఇచ్చి, తస్వామ్యం క్రింద భాగ లబ్ధం పొందటం;

(2) భూస్వామి తన భూమిని కవులుకు సహకార సంఘాని కిచ్చి, కవులు నిర్ణయం చేసుకొన్న ప్రకారం పొందటం;

(3) భూస్వామి తను హక్కుల్ని వదలుకొని, సహకార సంఘానికి సర్వ హక్కులు కలుగజేసి, భూమి విలువ వారిగా సహకార సంఘంలో వాటాలు పొందటం.

ఈ ప్రకారం దేశంలో 1,600 సహకార వ్యవసాయక్షేత్రాలు నిర్మించబడితే, ఉత్పత్తి పెరుగుతుందనీ, ఈ కేంద్రాలు ఆదర్శవంతంగా వుండి, సమష్టి వ్యవసాయ మార్గాన్ని దేశంలోగమించగలుగుతుందనే ప్రణాళికా నిర్మాణ భావం. అందుకే, ప్రథమ ప్రణాళికలో లేని ఈ ముఖ్యమైన ఈ మెలికను ద్వితీయ ప్రణాళికలో చేసి, వ్యవసాయ నిర్మాణ భవిత్వం పట్ల తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు.

ఈ రెండు ప్రణాళికలలో గల వ్యత్యాస భావాన్ని మనం ముందు గ్రహించి, దానిని ప్రచారం చెయ్యాలి. రైతులోకం జాగృతి పడాలి. విషయాలు తెలుసుకోవాలి. ఒకవేళ, చిన్న చిన్న సవరణలున్నయెడల గుర్తించి, వాటి సవరణకు కృషి చెయ్యాలి. ఈ రెండు ప్రణాళికల వ్యత్యాసం మన ప్రయాణ గమనాన్ని నిరూపిస్తుంది. అదే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది.

ఉత్తమ జీవిత చరిత్రలు

(3 వ పేజీ తరువాయి)

[illegible] వచ్చుతునక.

విడ్చుచున్న వంటిబిడ్డ కొక చిరునవ్వు నొసగి, దుఃఖపంకమగ్నమైయున్న వే లోకపోదార్చి, ఆశాప్రోత్సాహముల నిచ్చి, నవ్య మార్గమును బట్టునట్లు చేయగలమేని మనము జీవితమంతయు మౌనము ధరించవలసి వచ్చినను సన్నద్ధము లేదు."

ఇలా కేవలం ఆత్మ కథగా కాక, ఆత్మ భావ వ్యక్తీకరణంగా నడిచిన ఈ వ్యాసం ప్రతివారూ చదవవలసినదని వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఇందుతోపాటు టోకియోలో రాధాకృష్ణ దశమ ప్రవంత మత సమాజం అంతర్జాతీయ మహాసభలో ఇచ్చిన ప్రారంభోపన్యాసం కూడా ఇందుతో చేరి ఉన్నది.

ఇక అనువాదం మరీ మాటకు మాట ఉండవలె పనుకొనుటవల్లనూ, గ్రాంథికం కావడం వల్లనూ కొన్నిచోట్ల ఎగుడు దిగుడుగా ఉన్నది. "మరియు—యొక్క—కొరకు—" వంటివి చాలచోట్ల అనవసరంగా చేరినవి. "ఆత్మజ్ఞాన నిశ్చయము నిచ్చునది" అంటే తెనుగుగా కనిపించదు. ఒక పుస్తకంపేరు "ధైర్య నూతన ప్రవచము" అంటే ఏంబాగుంటుంది? "ఏలువలకు రక్షణము నిచ్చి" అంటే తెనుగువారికేం తెలుస్తుంది?

ముద్రణం అదీ మంచి ఆర్టుపేపరులో చక్కని కూర్పుతో వున్న పుస్తకం ముచ్చటగా నున్నది.

* * * *

ఇక సర్దార్ వల్లభభాయి జీవితం నరహరి పరీఖ్ బహు సమగ్రంగా వ్రాసినారు. అందులో ప్రథమ భాగం ముందే ప్రచురితమైనది. ఇది రామనారాయణ్ చౌధరీ చేసిన హిందీ అనువాదం—రెండవ భాగం.

(సర్దార్ వల్లభభాయి—ద్వితీయ భాగం—లేఖకుడు—నరహరి ద్వా. పరీఖ్; హిందీ అనువాదం—రామనారాయణ చౌధరీ, ప్రకాశకులు: నవజీవన ప్రకాశన మందిర్, అహమదాబాదు; పుటలు: 650. వెల: రు. 5)

దీనిని సమగ్ర జీవిత చరిత్ర అని విమాత్రం సంకోచించకుండా చెప్పవచ్చును. మొదటిభాగంలో సర్దార్జీ జననం మొదలు 1935 వరకు ఉన్నది. ఈ రెండవ భాగంలో 1930 శాసనోల్లంఘనం ఆరంభంనుంచీ 1942 క్విట్ ఇండియా ఉద్యమ ప్రారంభందాకా సర్దార్జీ జీవితం చిత్రితమై వున్నది.

సమగ్ర జీవిత చరిత్రకు ఉండవలసిన లక్షణాలన్నీ ఉన్న ఉద్గ్రంథమిది. అందుకు అనుకూలములైన సాధన సంపత్తి రచయిత కున్నది. గాంధీజీ అంతరంగమూ, ఆయన వెనువెంట నడచిన దేశీయ మహా సంగ్రామ రంగంలోని సమాహారమూ పరిశీలనలు.

తొలినుంచీ కాంగ్రెసు మహోద్యమంలో అతి ప్రధాన పాత్రను నిర్వహించినవాడు. గుజరాతులో ఆరంభకాలంనాడే అమేయమూ, అకుంఠితమూ, అనంతమూ అయిన రీతిగా జనమనః నీకలను దేశభక్తి వేదికలనుగా చేయుటలో అఖండపాత్రను నిర్వహించినవాడు.

కనుకనే ఆయన జీవితం వివరంగా తెలుసుకొనుట కూడా మన సమకాలిక భారత చరిత్రను సూక్ష్మంగా అవగాహనం చేసుకొనుటే కాగలదు.

ఇందులో ఎన్నెన్నో వివరాలు మనకు కానవస్తాయి. కోర్టులలో ఇచ్చిన వాఙ్మూలాలు సాక్షాల మొదలు, విచారణలోని ప్రశ్నోత్తరాల మొదలు, వారు వ్రాసిన ఉత్తరాల మొదలు, జన సారస్యతానికి బహుమతులు వంటివి ఏర్పాటు చేసి, రచయితలను, ప్రకాశకులను కూడా ప్రోత్సహిస్తున్న సమయంలో ఇతర భాషలలో వున్న 'అనర్హమణులను'—ముఖ్యంగా ఆంగ్ల భాషలో వున్న వాటిని—తెల్సా—(మేరీకోరెల్లి), వెండెటా (మిచెల్ హెచ్ నివుడ్), ది హౌండ్ ఆఫ్ ది బాస్కర్విల్స్ (సర్ ఆర్థర్ కానన్ డైల్) వంటివే గాక ప్రసిద్ధుల రచనలను ఇటువంటి రచయితలు తెలుగులో ప్రాయడానికి, ప్రచురించడానికి యత్నించి ఉత్తమసారస్యతాన్ని అందజేయవచ్చు గదా!

రాజద్రోహి : పాకెట్ సైజు నవల. 88 పేజీల. త్రివర్ణ ముఖ చిత్రం. మూల్యం 50 నయాపైసలు. ప్రచురించినది: ఎం. వి. ఎస్. పబ్లికేషన్స్, 21, పెరుమాళ్ మొదలీ వీధి, సౌకార్పేట, మద్రాసు—1.

విషబాణం

రాజద్రోహి నవల రెండవ భాగం. రచన : శ్రీ కృష్ణమోహన్. పాకెట్ సైజు 80 పేజీలు. 50 నయాపైసలు.

ప్రచురణ: ఎం.ఎస్.పబ్లికేషన్స్, 21, పెరుమాళ్ మొదలీవీధి, సౌకార్పేట, మద్రాసు—1.

విరోధి వ్యూహం

రచన